క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనృసింహ స్వామి



సీతానగరం: మండలకేంద్రంలో సువర్ణముఖి నదీతీరాన వెలసిన లక్ష్మీ నృసింహ స్వామి గురువారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీనివాసాచార్యులు ఈ మేరకు మాట్లాడుతూ లక్ష్మీనృసింహ స్వామి వారికి గురువారం ప్రీతికరమైన రోజు కావడంతో ప్రత్యేకంగా అలంకరించినట్లు తెలిపారు. ప్రతి గురువారం స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలనుంచి పూజాసామగ్రితో వివిధ రకాల వాహనాలతో భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొంటున్నారని చెప్పారు. దూరప్రాంతాల నుంచి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేస్తున్నట్లు తెలియజేశారు.

'ఏకలవ్య' ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



ప్రిన్సిపాల్ ఎర్రునాయుడు

మక్కువ: మండలంలోని అనసభద్ర గ్రామం సమీపంలో గల ఏకలవ్య పాఠశాలలో ఆరవతరగతిలో విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.ఎర్రునాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీలోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆరవతరగతి ప్రవేశాలకు విద్యార్థుల నుంచి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడంలేదన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 13వ తేదీన పి.కోనవలస, జోగింపేట, గుమలక్ష్మీపురం, సీతంపేట పాఠశాలల్లో పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు.

దివ్యాంగ పిల్లలకు మెడికల్ అసెస్మెంట్



దివ్యాంగ పిల్లలకు నిర్వహిస్తున్న మెడికల్ అసెస్మెంట్ కార్యక్రమం

సాలూరు: పట్టణంలోని రామాకాలనీలో గల భవితకేంద్రం వద్ద దివ్యాంగ పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎంఈఓ రాజకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 80 మంది హాజరయ్యారు. వారిని స్థానిక ఏరియా ఆస్పత్రి ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డా.లోక్‌నాయక్ తదితరులు పరిశీలించి పిల్లలకు అవసరమైన ఉపకరణాల కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త భానుమూర్తి, సాలూరు, పాచిపెంట, మక్కువ సహిత విద్య ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తోణాం పీహెచ్‌సీలో మలేరియా రికార్డుల పరిశీలన

సాలూరు రూరల్: మండలంలోని తోణాం పీహెచ్‌సీలో గురువారం మలేరియా అధికారులు రికార్డులను పరిశీలించారు.జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాల సందర్శనలో భాగంగా ఎన్‌సీవీబీడీసీ రాష్ట్ర ఉప సంచాలకుడు ఎ.టి.రామ నాథ రావు తోణాం పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డెంగీ జ్వరాల నమోదు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రక్తపరీక్షలు స్పష్టంగా ఉండాలని, దోమల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలోని 401 గ్రామాల్లో మొదట విడత స్ప్రేయింగ్ మే 15 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు, ఏఎంఓలు సూర్యనారాయణ, డీవీ రమణ పాల్గొన్నారు.

పాచిపెంట పీహెచ్‌సీ తనిఖీ

పాచిపెంట: స్థానిక పీహెచ్‌సీని ఎన్‌సీవీబీడీసీ ఉపసంచాలకుడు ఎ.టి.రామనాథరావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను ఆయన పరిశీలించారు. సాధారణ, మలేరియా జ్వరాలు ప్రబలుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి డా.టి.జగన్మోహనరావు,డాక్టర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలి



ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు ప్రభాకరరావు

పార్వతీపురం: ప్రథమ చికిత్సపై ప్రజలకు అవగాహన ఉండాలని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ యాళ్ల వివేక్ అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని వాసవీ డిగ్రీ కళాశాలలో ఇండియాన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ వైద్యుడు జి.ప్రభాకరరావు ప్రథమ చికిత్సపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ పి. మణిబాబు, మంచుపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

దూసుకుపోతున్న డి.శిర్లాం

- పంచాయతీలో జోరుగా అభివృద్ధి కార్యక్రమాలు
- ఆనందంలో పంచాయతీ ప్రజలు

మక్కువ:

మండలంలోని డి.శిర్లాం పంచాయతీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. గతంలో ఎన్నడూ జరగని విధంగా పంచాయతీ పరిధిలో ఇంటింటి కుళాయిల ఏర్పాటు, సీసీరోడ్లు, కాలువలు, గ్రావెల్ రోడ్లు, కల్వర్టులు, గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం, రహదారుల పనులకు ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. గతంలో తాగునీటి కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. అయితే గ్రామంలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటుచేయడంతో తాగునీటి సమస్య పూర్తిగా తీరిందని మహిళలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. అలాగే గ్రామంలో రూ.35లక్షలతో సచివాయం నిర్మించి ప్రజలకు సేవలందిస్తున్నారు. లోవరఖండిలో రూ.2.50లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం జరిగింది. డి.శిర్లాం గ్రామంలో చినవీధి, బీసీకాలనీలో రూ.26లక్షలతో కాలువల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రూ.4.50 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. రూ.21లక్షలతో రైతుభరోసాకేంద్రం నిర్మాణం చేపట్టారు. డి.శిర్లాం నుంచి లోవరఖండి మీదుగా దబ్బగెడ్డ వరకు రూ.6.50 కోట్లతో రహదారి, డి.శిర్లాం నుంచి, పార్వతీపురం మండలం కొత్తవలస వరకు రూ.1.50కోట్లతో రహదారి నిర్మాణం జరుగుతోంది.



ప్రారంభమైన గ్రామ సచివాలయం

రోడ్ల నిర్మాణంతో తొలగనున్న ఇబ్బందులు



డి.శిర్లాం గ్రామం నుంచి, లోవరఖండి మీదుగా దబ్బగెడ్డ వరకు, డి.శిర్లాం నుంచి, పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామం వరకు రహదారుల నిర్మాణం చేపట్టారు. గతంలో ఆయా రహదారులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, రహదారులపై ప్రయాణించాలంటే వాహనచోదకులు అనేక ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం వైట్‌మిక్సర్ పనులు జరిపించారు. రహదారి పనులు పూర్తయితే ఇబ్బందులు తీరుతాయి.

వాసిరెడ్డి అప్పలనాయుడు, ఎంపీటీసీ, డి.శిర్లాం

అబివృద్ధి చెందిన పంచాయతీ



మా పంచాయతీ పరిధిలో అభివృద్ధిపనులు జరిపించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరుచేయడంతో చాలా అభివృద్ధి చెందింది. గ్రామంలో సీసీరోడ్లు, కాలువలు, ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేసుకున్నాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సచివాలయం ద్వారా సమస్యలన్నీ, అధికారులు పరిష్కరిస్తున్నారు. రైతుభరోసా కేంద్రం పనులు త్వరలో పూర్తిచేసి, రైతులు సమస్యలు తొలగిస్తాం.

గేదల రాధిక, సర్పంచ్, డి.శిర్లాం



డి.శిర్లాం నుంచి దబ్బగెడ్డ వరకు జరుగుతున్న రహదారి పనులు



గ్రామంలో ఏర్పాటుచేసిన ఇంటింటి కుళాయిలు



గ్రామంలో నిర్మించిన సీసీరోడ్డు

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ జోరు



గడపగడపకు ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మజ

సాలూరు రూరల్: మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బోరబంద సచివాలయం పరిధిలో తెంటుబొడ్డవలస, దేవుబుచ్చింపేటలలో గడపగడపకు ప్రచారంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డిపద్మజ, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, జేసీఎస్ మండల కన్వీనర్ కళ్లేపల్లి త్రినాథ పాల్గొన్నారు. అలాగే మరిపల్లి పంచాయతీలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం అంటూ గడపగడపకు ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ జన్ని సీతారాం, మండల అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు పెద్దింటి మాధవరావు, కాగాన పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి సంక్షేమపథకాలు తమ నాయకుడు ఉపముఖ్యంత్రి రాజన్న దొరను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమం అభివృద్ధిని ప్రజలకు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే సాలూరు నియోజకవర్గంలో ఏజెన్సీ గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించిన ఘనత డిప్యూటీ సీఎం రాజన్నదొరకు దక్కుతుందని చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గం పరిధిలో బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణం 2019–2024 వరకు ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి జరిగినట్లు కళ్లకు కనిపిస్తోందన్నారు.



జగన్‌మోహనరెడ్డి అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు

బూత్ కమిటీలు కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: 2024 సాధారణ ఎన్నికల్లో బూత్ కమిటీలు కీలకమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో పార్వతీపురం మండలం పరిధిలోని 66 పోలింగ్ కేంద్రాలకు చెందిన వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన పార్వతీపురం నియోజకవర్గం నుంచి రెండవ సారి ఎమ్మెల్యేగా అలజంగి జోగారావు భారీ విజయం సాధించేందుకు అవసరమైన ప్రతి ఒక్క అవకాశాన్ని వదలకుండా అన్ని మార్గాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి ఒక్క బూత్ నుంచి తప్పకుండా 360 పైచిలుకు ఓట్లు వైఎస్సార్‌సీపీకి పోల్ అయ్యి ఆధిక్యం సాధించడమే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్‌ఎంపీపీలు, పార్టీ మండలాల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద సంఘం అధ్యక్షుడిగా తిరుపతిరావు

సాలూరు: పట్టణంలోని జూనియర్‌సివిల్‌జడ్జి కోర్టులో గురువారం జరిగిన న్యాయవాద సంఘం ఎన్నికలలో టి.తిరుపతిరావు రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వేణుగోపాలరావు, జనరల్ సెక్రటరీగా చంద్రశేఖర్ తదితర సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఎన్నికైన వారికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

సువిధ యాప్‌పై అవగాహన కల్పించుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు

సీతానగరం: 2024 సాధారణ ఎన్నికల్లో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులు ప్రచారం చేయడంకోసం ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి విధిగా అనుమతులు పొందాలని తహసీల్దార్ అడబాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ మేరకు తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై ఎం.రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్న కారణంగా ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల ననుసరించి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల అనుమతులతో పార్టీల జెండాలు, పోస్టర్లు, గుర్తులు, ప్రచార వాహనాలు వినియోగించాల్సి ఉందన్నారు. మండలంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలుచేయడానికి నిరంతరం మూడుటీమ్‌లు తిరుగుతున్నాయని చెప్పారు. ఎన్నికల అభ్యర్థులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సువిధ యాప్ ద్వారా ఎటువంటి అనుమతులు కావాలన్నా 48 గంటల్లోగా అనుమతులు పొందవచ్చని తెలియజేశారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వాహనాలకు జెండాలు కట్టే ముందు, గ్రామాల్లో సభలు నిర్వహించడానికి ముందుగా ఎన్నికల అధికా రుల అనుమతులు పొందాలని సూచించారు. త్వరలో గ్రామాల్లో ఎన్నికల నియమావళిని ప్రజలకు తెలియజేయడానికి అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వాహనాల తనిఖీలో ఫ్లయింగ్ స్క్వాడ్



వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి చిన్నారావు, పోలీసులు

సీతానగరం: సార్వత్రిక ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్దీ వాహనాల తనిఖీ ముమ్మరం చేశామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి చిన్నారావు చెప్పారు. ఈ మేరకు గురువారం అంటిపేట సమీపంలో ఆయన ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్నందున జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. నిరంతరం వాహనాలు తిరుగాడుతున్న రాష్ట్ర రహదారిపై ప్రధానకూడళ్లలో తనిఖీ చేశామని చెప్పారు. వాహనాలలో ఎటువంటి నిషేధిత సరుకులు తరలించరాదని, అనుమతులు లేకుండా నగదు తరలించడం నేరమని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి వాహనాలు నడపాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, అధికార సిబ్బంది సహకారంతో ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ పోలీసులు పాల్గొన్నారు.

కరాడవలసకు బీటీ రోడ్డు



కరాడవలసకు వేసిన బీటీ రోడ్డు



గతంలో ఉన్న రోడ్డు

- దశాబ్దాల గిరిజనుల కల సాకారం

సాలూరు రూరల్: గిరిశిఖర గ్రామాలకు రహదారుల నిర్మాణంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం రాజన్నదొర గిరిజనులకు పూర్తి న్యాయం చేశారు. కలలో కూడా గిరిశిఖర గ్రామాల గిరిజనులు ఊహించని విధంగా 2019 నుంచి 2024 మధ్య కాలంలో గిరిశిఖర గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం జరిగింది. అందులో భాగంగా జాతీయ రహదారి26 నుంచి సాలూరు మండలం కరాడవలస గ్రామానికి 7.30కిలోమీటర్లు బీటీ రోడ్డు, అలాగే పాచిపెంట మండలంలోని రొడ్డవలస ఆజూరు మీదుగా కరాడవలసకు రూ.4.96 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గతంలో ఈ గ్రామాల ప్రజలు రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది. మైదాన ప్రాంతానికి రావాలంటే కొండలు దిగి కాలి నడకన వెళ్లేవారు. ఇప్పుడు బీటీ రోడ్డు నిర్మాణం కావడంతో గ్రామానికి నేరుగా వాహనాలు చేరుకుంటున్నాయి. అలాగే వారు పండించిన పంటలు, అటవీ ఉత్పత్తులు వాహనాలలో పట్టణాలకు తీసుకువెళ్లి అమ్ముకుంటున్నారు. తమ గ్రామానికి బీటీ రోడ్డు వేయించిన జగనన్నను డిప్యూటీ సీఎం రాజన్నదొరను చిరకాలం గర్తుపెట్టుకుంటామని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

దశాబ్దాల కల నెరవేరింది



చిన్న నాటినుంచి కొండల్లో జీవనం సాగిస్తూ ఎప్పుడు ఇలాగే ఉండిపోతామని అనుకునేవాళ్లం. అయితే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొద్దికాలంలోనే డిప్యూటీ సీఎం రాజన్నదొర చొరవతో గిరిజన గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి కావడం సంతోషంగా ఉంది. ఇంత అభివృద్ధి చేసిన రాజన్న దొరను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుని సీఎం జగన్‌మోహన్ రెడ్డికి కానుకగా పంపిస్తాం.

– గెమ్మెల శంకర్రావు, సర్పంచ్ కరాడవలస

సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీ



ఎ. కోనవలస చెక్‌పోస్ట్ వద్ద రికార్డులు పరిశీలిస్తున్న ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్

పాచిపెంట: అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సాలూరు శాసనసభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి.విష్ణు చరణ్ గురువారం తనిఖీ చేశారు. ఈ మేరకు మండలంలోని పి కోనవలస, పద్మాపురం చెక్ పోస్టులను పరిశీలించి సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టల వద్ద నిరంతరం పటిష్ట నిఘా ఉండాలని స్పష్టం చేశారు. కేసుల నమోదు, సీజ్ చేసినవాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమంగా మద్యం, నగదు తరలించకుండా 24 గంటలు పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా చెక్ పోస్ట్ తనిఖీలను కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యేక పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

అందరికీ అండగా ఉన్నాం

- ఎమ్మెల్యే జోగారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: సీఎం జగన్‌మోహన్ రెడ్డి 58నెలల పాలనలో అందరికీ అండగా ఉండి పక్కాగా సంక్షేమ ఫలాలను అందించి, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించామని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. బలిజిపేట మండలంలోని సుభద్ర గ్రామంతా మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ కుటుంబం, గ్రామం అభివృద్ధి చెందాలంటే తిరిగి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అందరికీ జీవనోపాధి కల్పించిన ప్రభుత్వం ఇది అని అన్నారు. 58 నెలల పాలనాకాలంలో అందరికీ అండగా ఉండి, కరోనా కష్టకాలంలో ఎన్నో సేవలు అందించడమే కాకుండా నిరుపేదలకు ఆర్థిక పరమైన ఇబ్బందులు లేకుండా పాలనసాగించామని తెలిపారు. మీ కుటుంబానికి, గ్రామానికి మంచి జరిగిందని భావిస్తే తిరిగి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సింహాచలమమ్మ, ఎంపీటీసీ పి.లత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, సింహాచలం నాయుడు, కె.ఉమ, కృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, సర్పంచ్‌లు ఆర్.శ్రీనివాసరావు, కె.విజయ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజామద్దతుతో మళ్లీ వైఎస్సార్‌సీపీదే గెలుపు

పార్వతీపురంటౌన్: ప్రజామద్దతుతో మళ్లీ గెలిచి నిలిచేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు గురువారం పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో 23వ వార్డు సారిక వీధి, శివాలయం వీధి, అరకాల వీధి, బోటు వీధుల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి పోటీ చేస్తున్న అలజంగి జోగారావు ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు వెళ్లి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99% నెరవేర్చడమే కాకుండా హామీ ఇవ్వని అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టి రాష్ట్ర ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరిచారన్నారు. విద్య, వైద్య వ్యవస్థల్లో సమూలంగా ప్రక్షాళన చేసి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నేడు దేశంలోనే గర్వించేలా రాష్ట్రంలో విద్య, వైద్య వ్యవస్థలను మెరుగుపరిచారన్నారు. మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వారి పేరిట అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డేనని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలితాలే మళ్లీ ఆయనను 2024 ఎన్నికల్లో గెలిపించి తీరుతాయన్నారు.



పట్టణంలోని సారిక వీధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

ఫ్యాన్‌కే మా ఓటు

ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుని మన ప్రాంతాన్ని మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా చూడాలని, అందుకు మీ అందరి దీవెనలు, మద్దతును అందించాలని కోరారు. ప్రతి గడప వద్ద ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలుకుతూ తమకు ఎంతగానో మేలు చేసిన ఈ ప్రభుత్వానికి కాక మరి ఇంకెవరికి మేము మద్దతు ఇస్తామని, మా అందరి పూర్తి సహాయ సహకారాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికేనని, మళ్లీ తమ కుటుంబాలన్నీ కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జోగారావును, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ని గెలిపించుకుంటామంటూ ప్రజలంతా ఎమ్మెల్యే జోగారావును ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు మంత్రి ఉమామహేశ్వరి, తాడ్డి శంకర్రావు, రణభేరి చిన్నంనాయుడు, ఎస్.లావణ్య, గృహసారథులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వెంకంపేటలో ఎన్నికల ప్రచారం



వెంకంపేట గ్రామస్తులతో మాట్లాడుతున్న జోగారావు

పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ రావాలని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని వెంకంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ఓటర్లను కలుసుకుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనకు ఎమ్మెల్యేగా మరో అవకాశాన్ని ఇచ్చి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలని కోరుతూ ప్రజల వద్ద ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ తీళ్ల కృష్ణారావు, పీఏసీఎస్ చైర్మన్ తీళ్ల శివున్నాయుడు, వైస్ ఎంపీపీ సిద్ధా జగన్నాథ రావు, బంకురు రవికుమార్, పార్టీ నాయకులు మజ్జి శేఖర్, బలగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ బడే రామారావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మువ్వల సత్యం నాయుడు, బోగిల సింహాచలం, తాన్న శ్రీరాములు, గణేష్, సాయి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.